

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 26 | జూన్ | 2026 • పేజీలు : 5

# నేడు మండలానికి తుమ్మల రాక

- కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ పరిశీలించనున్న మంత్రి తుమ్మల



**వేంసూరు, జూన్ 25, ప్రజాజ్యోతి** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండల పరిధిలోని కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించనున్నారు. ఖమ్మం జిల్లాలో తొలి పామాయిల్ ఫ్యాక్టరీగా శేరవేగంగా నిర్మాణం జరుగుతున్న ఈ ఫ్యాక్టరీ పనులను మంత్రి తుమ్మల పరిశీలించనున్నారు. గత సంవత్సరం ఉగాది రోజున శంకుస్థాపన చేయబడిన ఈ ఫ్యాక్టరీ నిర్మాణపు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ ఫ్యాక్టరీని అతి త్వరలో ప్రారంభించి ఖమ్మం జిల్లా పామాయిల్ రైతులుకు అందించాలనే లక్ష్యంతో మంత్రి తుమ్మల ఉన్నారు. ఈ ఫ్యాక్టరీ ప్రారంభమైతే వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, తల్లాడ, వైరా, కల్లూరు మండల పామాయిల్ రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. నేడు సాయంత్రం మూడు గంటలకు మంత్రి తుమ్మల కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ పనులను పరిశీలించనున్నారు.




# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

2 లో..

- ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి
- క్రిటికల్ కేర్ భవనం పనులు వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలి
- పరిశుభ్రత, పారిశుధ్యం, రోగులకు మెరుగైన సేవలు, మర్యాదపూర్వక వైఖరిపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
- ఎస్ ఐఆర్ కార్యక్రమంలో భాగంగా విడివోస్ కాలనీలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన మంత్రి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన మంత్రి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, ఔషధాల లభ్యత, వైద్యులు, సిబ్బంది పనితీరు, తదితర అంశాలపై వైద్య అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులతో నేరుగా మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి, వారి సహాయకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా

మిగతా 2 లో...

# ఆగస్టు మొదటివారం నాటికి యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



- వచ్చే వర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు చేరాలి
- ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సీతారామ ద్వారా గోదావరి సాగునీరు సరఫరా
- యాతాలకుంట టన్నెల్ లోపలికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించిన ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో కీలక భాగమైన యాతాలకుంట టన్నెల్ నిర్మాణం, లైనింగ్ పనులను ఆగస్టు మొదటివారం నాటికి పూర్తి చేసి గోదావరి జలాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం సత్తుపల్లి మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ తో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

మిగతా 2 లో...

# ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై బిఎల్ఓ లకు అవగాహన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి, జూన్ 25 (ప్రజాజ్యోతి)** ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై బి ఎల్ వో లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు ప్రక్రియ నమోదును సమర్థవంతంగా నిర్వహించాలని, మృతిచెందిన వారిని తీసివేసి, వలస కార్మికులను గ్రహించి వాటర్ ప్రక్రియ చేయాలని వారికి ఆదేశించారు. బి ఎల్ వో లు వోటర్ ఇంటికి వచ్చి ఎన్యుమరేషన్ ఫార్మ్స్ ఇస్తారని వాటికి ఫోటో అంటించే పూర్తిగా ఫిల్ చేసి, తెలియని పక్షంలో వారిని అడిగి పూర్తి చేసిన దరఖాస్తులు బిఎల్వోలకు అందజేయాలని తెలిపారు. ఏమైనా ఇబ్బంది ఉంటే 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పూర్తిగా

మిగతా 2 లో...

# ప్రాణాలు పోతే తప్ప పట్టించుకోరా...!

- ప్రజాప్రతినిధులు పట్ల నిర్లక్ష్యం తగదు
- విద్యుత్ అధికారుల పై సర్పంచ్ ఆగ్రహం

**నేలకొండపల్లి, జూన్ 25 ప్రజాజ్యోతి:** విద్యుత్ శాఖ అధికారులు.. ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా అని మంగాపురంతండా సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి ప్రశ్నించారు. మండలం లోని మంగాపురంతండా లో విద్యుత్ సమస్యల పై గురువారం గ్రామంలో విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.. పంచాయతీ నర్సరీ లో ట్రాన్స్ఫార్మర్. కోసం నాలుగు నెలల క్రితం డీడీ లు చెల్లించామని పేర్కొన్నారు. కానీ నేటి వరకు ఆ సమస్య ను పట్టించుకోలేదన్నారు. గ్రామంలో ఇటీవల విద్యుత్ స్థంభాలు విరిగి ప్రమాదకరంగా ఉన్నప్పటకీ పనులు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి... ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని పలుమార్లు ఫిర్యాదు చేసినా

మిగతా 2 లో...

## ప్రాణాలు పోతే తప్ప పట్టించుకోరా...!

(మొదటి పేజీ తరువాయి...)

గోడు పట్టించుకునే వారు లేరన్నారు. ప్రజాప్రతినిధులు సమస్యలు చెబితే పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు, రైతుల ప్రాణాలు పోయే వరకు స్పందించరా అని ప్రశ్నించారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు ప్రమాదకరంగా మారాయని పేర్కొన్నారు. విద్యుత్ అధికార్ల నిర్లక్ష్యం పై రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి ఉన్నారు.

## ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై బిఎల్ఓ లకు అవగాహన



(మొదటి పేజీ తరువాయి...)

తెలుసుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా మ్యాపింగ్ ఫార్మ్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఈనెల 30న సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని దాని ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా 22వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ ఇంటింటికి వెళ్లి ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని ఇంటి యజమానులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్లినికల్ అప్రెంటిస్షిప్ శిక్షణ కొరకు జులై 10 లోగా దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవిబాబు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఇంటర్మీడియట్ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఎం.పీ.హెచ్.డబ్ల్యూ-ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులో మార్చి 2022 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థినులకు ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకొని ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే.రవి బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూలై 10 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

## నూతన దంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం



**సత్తుపల్లి, జూన్ 25 (ప్రజాజ్యోతి ):** పట్టణంలోని 18 వ వార్డులో గల ఉపేంద్ర సాయి,లాస్య హేమ వివాహం, జే కన్వెన్షన్ లో జరిగిన నితిన్, నందినీల నిశ్చయ తాంబూలానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు హాజరై కాబోయే నూతన వధువు వరులను ఆశీర్వదించి, అక్షింతలు వేశారు. నిండు నూరేళ్లు,అష్టైశ్వర్యాలు ఆరోగ్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా దీవించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



(మొదటి పేజీ తరువాయి...)

ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. భవనం ప్రారంభోత్సవానికి ముందే ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఆసుపత్రికి వచ్చే ప్రధాన రహదారికి ఇరువైపులా ఆకర్షణీయమైన మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్ర వాతావరణం ఉండాలని, అంతర్గత రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి గుంతలు లేకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆసుపత్రుల్లో ప్రతి రోగి సంతృప్తి చెందే విధంగా సేవలు అందించాలని మంత్రి అన్నారు. అనంతరం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నియోజకవర్గంలోని విడివోస్ కాలనీలో కొనసాగుతున్న ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను మంత్రి పరిశీలించారు. ఇంటింటి సర్వే,వివరాల నమోదు ప్రక్రియ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, వేగవంతంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.నరేందర్, వైద్య శాఖ అధికారులు,తదితరులు వున్నారు.

# ఆగస్టు మొదటివారం నాటికి యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి










(మొదటి పేజీ తరువాయి...)

సందర్శించారు. టన్నెల్ లోపలికి నడుచుకుంటూ వెళ్లి పనుల పురోగతి, లైనింగ్ నిర్మాణం, భద్రతా ప్రమాణాలు, నాణ్యత నియంత్రణ చర్యలను పరిశీలించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించి పనుల వేగంపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ యాతాలకుంట టన్నెల్ నిర్మాణ పనులను ఆగస్టు మొదటివారం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. యాతాలకుంట టన్నెల్ పూర్తి కావడం ద్వారా సత్తుపల్లి ట్రంక్ కాలువకు గోదావరి జలాలు చేరి సత్తుపల్లి నియోజకవర్గంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం కలుగుతుందని తెలిపారు. టన్నెల్ పూర్తయిన వెంటనే రుద్రాక్షపల్లి, బేతుపల్లి ప్రాంతాలతో పాటు ఎన్టీఆర్ ప్రధాన కాలువకు నీటి సరఫరా సులభతరం అవుతుందని తెలిపారు.రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను వైరా ప్రాజెక్టుకు తరలించి ఆయకట్టు రైతులకు నీటి కొరత లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సీతా రామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా వ్యవసాయాభివృద్ధికి విశేష అవకాశాలు ఏర్పడతాయని వివరించారు.యాతాలకుంట టన్నెల్ పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అదనంగా సుమారు లక్ష ఎకరాలకు సాగు నీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. దీంతో రైతులు పంటలు సాగు చేసే అవకాశం కలుగుతుందని, వ్యవసాయ ఉత్పాదకతతో పాటు రైతుల ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు.టన్నెల్ నిర్మాణ పనులు ప్రారంభమైన నాటి నుంచి ఇరిగేషన్ శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని, మరింత వేగంపెంచి మిగిలిన లైనింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. రెండు వైపులా అదనపు యంత్రాలు, సిబ్బందిని వినియోగించి పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.పనుల అమలులో ఎదురయ్యే సాంకేతిక,పరిపాలనా లేదా ఇతర సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణీత గడువు దాటకుండా పనులు పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలానికే గోదావరి జలాలు బేతుపల్లి చెరువు, సత్తుపల్లి ఆయకట్టు ప్రాంతాలకు చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పనులను మరింత వేగవంతం చేసి ఆగస్టు లోపల పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరాదని, నిర్దేశిత సాంకేతిక ప్రమాణాలు, ఇంజినీరింగ్ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించాలని సూచించారు.టన్నెల్ నిర్మాణ సమయంలో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పనుల ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరాదని, నిర్దేశిత సాంకేతిక ప్రమాణాలు, ఇంజినీరింగ్ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ టన్నెల్ అండ్ సేఫ్టీ కార్యదర్శి కల్నల్ పరిక్షిత్ మెహ్రా, చీఫ్ ఇంజనీర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కృష్ణ, ఇంజినీరింగ్ సిబ్బంది, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల ఉచ్చులో పడోద్దు

- టౌన్ ఏసీపీ రమణమూర్తి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. జూన్ 26 న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జైలు లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో టౌన్ ఏసీపీ పాల్గొని మాట్లాడుతూ ఖైదీలకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, దుష్పరిణామాలు వాటి నుంచి విముక్తి పొందే మార్గాలపై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమన్నారు. జైలు జీవితం నుండి బయటపడిన తర్వాత వారు ఆరోగ్యకరమైన, నేరరహిత జీవితాన్ని గడపడానికి కౌన్సెలింగ్ అవసరమన్నారు. ముఖ్యంగా చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు.ఎన్డీపీఎస్ యాక్ట్ పై అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ,క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని కఠినశిక్షలు తప్పవని సూచించారు.మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు.ఉచితంగా వైద్య సహాయం అంది స్తామన్నారు.కార్యక్రమంలో జైలు సూపరిండెంట్ శ్రీధర్, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్,జైలర్ సక్రూ, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి
- 5 వేల ఉద్యోగాల ఎంపిక కోసం కిట్స్, వరంగల్ లో జాబ్ మేళా నిర్వహణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎన్.ఎస్.డి.సి.ఆధ్వర్యంలో వరంగల్ కౌశల్ మహోత్సవ్ పేరిట కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్ నందు జూన్ 27న శనివారం ఉదయం 9 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మొత్తం 5000 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇంటర్ ఆపై విద్యార్హతలు ఉండి ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## సర్ తొలి రోజు విజయవంతం



**నేలకొండపల్లి, జూన్ 25 ప్రజా జ్యోతి :**కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమం గురువారం తొలిరోజు విజయవంతంగా ముగిసింది. మండలం లోని మొత్తం 32 గ్రామ పంచాయతీలలో 59 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటి లో బీఎల్వే లు తొలి రోజు లాంచనంగా ప్రారంభించారు. 59మంది బీఎల్ వో లు ఫారాలు పంపిణీ కార్యక్రమం ను చేపట్టారు. తహశీల్దార్ రాంప్రసాద్ తో పాటు ఆరుగురు సూపర్వైజర్లు సర్ కార్యక్రమం ను పర్యవేక్షించారు. కొత్తకొత్తూరు లో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతా రాములు కు ఎన్యూమరేషన్ పారాం ను బీఎల్వో అందించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని ఇంటింటి కార్యక్రమం ను ఆయా పంచాయతీ సర్పంచ్ లకు ఫారాలు అందించి కార్యక్రమాలను ప్రారంభించారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే పై కాలిపోయిన కారు

- ప్రాణాలు కాపాడుకున్న ఏడుగురు యువకులు
- వేంసూరు సమీపంలో ప్రమాదం



**వేంసూరు జూన్ 25 ప్రజాజ్యోతి** వేంసూరు సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ హైవేపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కారు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. అయితే కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు యువకులు సమయస్ఫూర్తితో బయటకు రావడంతో పెను ప్రమాదం తప్పింది.పోలీసుల వివరాల ప్రకారం, హైదరాబాద్ నుంచి ఎర్రవరం వైపు కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు యువకులు వేంసూరు సమీపానికి చేరుకోగానే కారు ముందు టై ర్ అకస్మాత్తుగా పేలింది. దీంతో వాహనం అదుపు తప్పి రోడ్డుపక్కనున్న రక్షణ రై లింగ్‌ను బలంగా ఢీకొట్టింది.ప్రమాదం జరిగిన వెంటనే కారులో మంటలు చెలరేగాయి. పరిస్థితిని గుర్తించిన యువకులు వెంటనే వాహనం నుంచి బయటకు రా వడంతో ప్రాణాలతో బయట పడ్డారు. ఈ ఘటనలో వారికి స్వల్ప గాయాలే కాగా, కారు పూర్తిగా అగ్నికి ఆహుతైంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. స్థానికులు, హైవే సిబ్బంది సహాయక చర్యలు చేపట్టగా, ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు,ఉద్యోగులు,పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం,ఖమ్మం వారు జూన్ 29న సోమవారం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు "నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని ఖమ్మం న్యూ ఎరా హై స్కూల్ వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించ బడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా షార్ట్ ఫిలిమ్

- ప్రారంభించిన సర్పంచ్ అంబికా





**చింతకాని జూన్ 25ప్రజాజ్యోతి :**రేపల్లెవాడ గ్రామంలో పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా షార్ట్ ఫిలిం ప్రారంభించిన సర్పంచ్ మడిపల్లి అంబికా రాంప్రసాద్ గ్రామాల్లో ఉన్న కళాకారులను ప్రోత్సహించాలని కోరినారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గారు,ఉప సర్పంచ్ బంధం చిన్నకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు బంధం కృష్ణ,నాగ బండి వెంకటనారాయణ,మడిపల్లి కిరణ్ బాబు,మోహన్ రావు,వెంకటేశ్వర్లు,మడిపల్లి చిన్న భాస్కర్,బంధం చిన్నచింతరావు,శ్రీనివాసరావు, నాగేశ్వర రావు,వేశాల రంగయ్య,పోతగాని గురవయ్య దర్శికులు కట్ట ధర్మారావు, సహాయ దర్శకులు కట్ట రామారావు,ఫ్రాంటింగ్ కాటబత్తిని శీను,నటులు అంగిడి వెంకట, షేక్ నబుల్,వేషాల వెంకటేశ్వర్లు కెమెరామెన్ తదితరులు పాల్గొన్నారు.

## నక్కబోయిన శ్రీనివాసరావుకు సిపిఐ నాయకుల నివాళులు

**చింతకాని జూన్ 25ప్రజాజ్యోతి :**భారత కమ్యూనిస్టు పార్టీ కోదుమూరు సీనియర్ కామ్రేడ్ నక్కనబోయిన శ్రీనివాసరావు స్వర్గస్తులైనారు వారి పార్థివ దేహం పై పార్టీ జెండాను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి కొండపర్తి గోవింద రావు కప్పి నివాళులర్పించినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నక్కనబోయిన శ్రీనివాసరావు కుటుంబం వారి తండ్రి కాడ నుంచి కూడా పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉన్నారని పార్టీ కోసం పని చేశారని వారి సేవలు చిరస్మరణీయమని పుట్టిన దగ్గరనుంచి చని పోయేవరకు ఒకే పార్టీలో కొనసాగడం వారి నిజాయితీకి నిదర్శనమని భవిష్యత్తులో వారి కుటుంబానికి ఎటువంటి ఆపద వచ్చిన పార్టీ వైపు నుంచి అండగా ఉంటామని తెలియజేశారు జిల్లా కార్యవర్గ స భ్యులు కూచిపూడి రవి మాజీ సర్పంచ్ లు నక్కనబోయిన సుజాత కృష్ణ పాతూరు లక్ష్మీ వెంకటేశ్వర్లు మాజీ ఎంపిటిసి నారపోగు హేమ నాగార్జున కాంగ్రెస్ నాయకులు పెంట్యాల అప్పారావు వేముల యాదగిరి గారుశాఖ కార్యదర్శి నేరేడు గోవిందరావు శాఖ సహాయ కార్యదర్శి చలగొండ్ల సాయి గ్రామ నాయకులు చంద్రకా నీ వెంకన్న జనగం వెంకటేశ్వర్లు సారక్క వెంకటేశ్వర్లు గాడిదలు ఉపేందర్ నారపోగు శ్రీను చెన్నప్ప నక్కన బోయినశ్రీను లింగయ్య రామయ్య కనకయ్య గాడిదల కోటయ్య నూకల నాగయ్యయూత్ మండల నాయకులు బిళ్ల భాను గాడిదల అనిల్ నక్కన బోయినరాకేష్ప్రవీణ్ గోపి నారపోగు సంపత్ నారపోగు వీరబాబు పాల్గొన్నారు.



## పట్టణ అభివృద్దే మా లక్ష్యం

- ప్రజల సేవే మా కర్తవ్యం రెహనా కమల్



**సత్తుపల్లి జూన్25(ప్రజా జ్యోతి )**సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో దిన దినం ఎంతో పట్టణ అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతుండటంతో, మున్సిపాలిటీ లోని డ్రైనేజీ వ్యవస్థ రోజురోజుకు మెరుగు పడుతుంది. ఎన్నో సంవత్సరాల తరబడి పేరుకుపోయి, శిధిలావస్థలో ఉన్న డ్రైనేజీ లను పూర్తిగా తొలగించి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించటమే మా కర్తవ్యం మునిసిపల్ చైర్ పర్సన్ స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహాయ సహకారాలతో, పట్టణ ప్రజలు సమస్య వివరిస్తే దానిని పూర్తిగా పరిష్కరించే దిశలో పాలకవర్గం ముందుంటున్నారు. గెలిసి కొన్ని నెలల సమయంలోనే ప్రజల సమస్యను పూర్తిగా తీర్చటంలో,తమ వంతు ముద్ర వేసి పట్టణ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. గత పదేళ్ల క్రితం పట్టణంలోని కాకర్లపల్లి రోడ్ లో శివ సాయి అపార్ట్మెంట్ కు డ్రైనేజీ వ్యవస్థ లేదు. అక్కడ నివాసులు డ్రైనేజీ కావాలని శాసన సభ్యురాలు దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే అక్కడ డ్రైనేజీ నిర్మించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కి ఆదేశాలు జారీ చేయడంతోనే,మున్సిపల్ సిబ్బందితో గురువారం అపార్ట్మెంట్ వాసుల సమస్యను దగ్గరుండి పరిష్కరించి, డ్రైనేజీ వ్యవస్థ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం నీరు నిలిచిపోయి, వరద నీరు పోయే మార్గం లేక,ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలుసుకున్నానని దీని ద్వారా దోమల వ్యాప్తి, దుర్వాసన,అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి, ప్రజలకు అనారోగ్యన బారిన పడే అవకాశాలు ఉన్నాయని, పట్టణం అభివృద్ధి చేయటం మా కర్తవ్యం గా, అదే దిశలో ప్రజలకు సేవ చేయటం మా బాధ్యతగా పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ విధంగా సమస్యలను పరిష్కరిస్తుంటే పట్టణ ప్రజలు ఆమెను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు, అపార్ట్మెంట్ వాసులు ఉన్నారు.

## వందనం గ్రామ శాఖ అధ్యక్షులుగా పొన్నం శంకర్ రావు



**చింతకాని జూన్ 25ప్రజాజ్యోతి :** ఏఐసీసీ,రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మరియు జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపి యాదవ్ ఆదేశాల మేరకు చింతకాని మండలంలోని వందనం గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సంజీవ రెడ్డి అధ్యక్షతన నూతన అధ్యక్షుని సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జోనల్ ఇన్చార్జులు కొప్పుల గోవిందరావు,పంది మురళి సమక్షంలో వందనం నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పొన్నం శంకర్రావు, ఉపాధ్యక్షులుగా షేక్ మోయిన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు మాట్లాడు తూ వందనం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఐక్యత, క్రమశిక్షణ, సామాజిక న్యాయం అనే సిద్ధాంతాలతో ముందుకు సాగుతుందని అన్నారు. గ్రామంలో వివిధ అభిప్రాయాలు, వర్గాలు ఉండటం సహజమే అయినప్పటికీ,పార్టీ ప్రయోజనాలు మరియు గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అందరూ ఒకే వేదికపైకి వచ్చి ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా పొన్నం శంకర్రావు, ఉపాధ్యక్షులుగా షేక్ మోయిన్ ఎన్నిక కావడం వ్యక్తుల విజయం మాత్రమే కాదని,వందనం గ్రామ కాంగ్రెస్ కుటుం బం మొత్తం సాధించిన విజయమని అన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలో ప్రతి కార్యకర్త అభిప్రాయానికి గౌరవం కల్పించి,అందరికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయం తీసుకోవడం పార్టీ ప్రజాస్వామ్య సంప్రదాయాలకు నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాశం సంజీవరెడ్డి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ పాషా,ఆవుల సైదులు,ఓరు సురేష్, పొన్నం పెద్ద శంకర్రావు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహానం పై నుంచి పడి తీవ్ర గాయాలు



**నేలకొండపల్లి, జూన్ 25 ప్రజా జ్యోతి:** అనారోగ్యంతో హస్పిటల్ కు వెళ్లి చూపించుకుని ఇంటికి వస్తుండుగా...ద్విచక్ర వాహానం అదుపు తప్పి కింద పడి తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకుం ది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన భూ క్యా రాములు అనారోగ్యంతో నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో గురువారం చూపించుకునేందుకు వచ్చాడు. పరీక్షల అనంతరం ఇంటికి ద్విచక్ర వాహానం పై తిరిగి వెళ్తుండుగా... నాచేపల్లి సమీపంలో ద్విచక్ర వాహా నం చైన్ తెగింది. దీంతో రోడ్డు పై పడటం వలన తీవ్ర గాయాలైయ్యాయి. ఇంటికి వెళ్లకుండానే తిరిగి హస్పిటల్ కు వెళ్లి వైద్యం చేయించుకున్నారు.

# రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

- **పువాళ్ళ దుర్గాప్రసాదరావు, రాయల నాగేశ్వరరావు**



**కారేపల్లి, జూన్ 25, ప్రజా జ్యోతి:** ఈనెల 30వ తారీఖున జరుగు రైతు ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేయాలనీ ఖమ్మం సుడా చైర్మన్ పు వాళ్ళ దుర్గాప్రసాదరావు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు లు అన్నారు. సింగరేణి మండల కేంద్రం లోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు ,అభిమానుల తో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన సన్నాక సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30వ తారీకు మంగళవారం నాడు మధుర నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీ పరిధిలో మోత్కేపల్లి గ్రామంలో నిర్వహించు రైతు ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేయాలి, ఈ బహిరంగ సభకు సింగరేణి మండలం నుంచి పది వేల మందిని తరలించాలని వారు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడ దగ్గర నుంచి ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుంది. రైతుని రాజు చేయాలని ఉద్దేశంతో రుణమాఫీ, రైతు భరోసా, వరికి బోనస్, రైతు పండించిన ప్రతి గింజ నిలవ చేసుకొనుటకు గిడ్డంగుల నిర్మాణం,స్థానిక ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయకృషితో మండలంలో పండించిన ప్రతి మొక్క జొన్న గింజ కొనుగోలు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలన మొదలయ్యే టైం కి అప్పులతో మునిగిపోయి ఉన్నది, అయినా బడుగు బల హీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది. ఈనెల జరుగు రైతు భరోసా రైతు ఆశీర్వాద బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హాజరవుతారు. ఆయన చేతుల మీదుగా రైతు భరోసా పైకం మొత్తం రైతు ఖాతాలలో ఏక సమయంలో వేయటం జరుగుతుంది. రైతులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు ,మాజీ ప్రజాప్రతినిధులు ,అధిక సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గి న్నేని శ్రీనివాసరావు, సింగరేణి సర్పంచ్ మేదర వీర ప్రతాప్ టోనీ, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు భూఖ్య రంజిత్ కుమార్, జిల్లా కిషన్ సెల్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి,నాయకులు పెద్ద బోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య , గుడుపూడి తిరుమలరావు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- **టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ**
- **కాంట్రాక్ట్ ఉద్యోగులకు లైఫ్ ఇన్సూరెన్స్‌సౌకర్యం కల్పించడం పట్ల టీఎస్ యుటిఎఫ్ హర్షం**



**బోనకల్, జూన్ 25(ప్రజా జ్యోతి ):** కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలనీ ,టియస్ యుటిఎఫ్ కాంట్రాక్టు ఉద్యోగులకు లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం రాష్ట్రప్రభుత్వం కల్పించడం పట్ల టియస్ యు టి ఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, గతంలో ఇచ్చిన హామీ మేరకు సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని, బేసిక్ పే అమలు చేయాలని, ఆప్షనల్ హాలిడే సౌకర్యాలు కల్పించాలని, కేర్ టేకర్స్ ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల నాయకులు భాణోతు. రమేష్‌పాల్గొన్నారు.

## సింగరేణిలో ఎస్ ఐఆర్ కార్యక్రమం ప్రారంభం

- **2002 ఓటర్ జాబితా కీలకం ,ఎమ్మార్వో, సర్పంచ్ టోనీ**



**కారేపల్లి, జూన్ 25, ప్రజా జ్యోతి:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్– స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని సింగరేణి గ్రామపంచాయతీలో గురువారం ప్రారంభించారు. ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, తప్పులులేకుండా రూపొందించేందుకు చర్యలు చేపట్టారు. ఓటరు జాబితాలో కొత్తగా పేర్ల నమోదు, మార్పులు, సవరణలు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ) మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, గ్రామంలోని ప్రతి అర్హుడు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన సవరణలు చేసుకోవాలని కోరారు. 2002 ఓటర్ లిస్టు ఆధారం ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతుందన్నారు. 2002 ఓటర్ లిస్టులు బీఎల్వో ల వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారు 2002 శాసనసభ ఓటర్ జాబితా లోని పోలింగ్ స్టేషన్, క్రమ సంఖ్య ఫారం లో నమోదు చేయాలని సూచించారు. పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉన్నవారు సంబంధిత ఫారాలను బీఎల్ వోల ద్వారా సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, జీపీ కార్యదర్శి బి.నెహ్రూ, బీఎల్ వోలు,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలోని పెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏడీఏ

**కారేపల్లి, జూన్ 25, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలోని పెర్టిలైజర్ షాపులను గురువారం వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణ శ్రీ తనిఖీ చేశారు. కారేపల్లి, సీతారాంపురం, కోమట్లగూడెం గ్రామాలలోని సోసైటీ ఫెర్టిలైజర్ సేల్ పాయింట్లు, గోమోర్ కేంద్రాన్ని ఏడిఏ తనిఖీ చేసి గొడౌన్ లో స్టాక్, పీవోఎస్ మిషన్, పెర్టిలైజర్ యాప్ లో స్టాక్ లను పరిశీలించారు. స్టాక్ వచ్చిన వెంటనే పీవోఎస్ మిషన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులకు యూరియాను అందుబాటులో ఉంచటానికి అన్ని సోసైటీ సేల్ పాయింట్లలో యూరియా నిల్వ ఉంచటం జరుగుతుందన్నారు. రైతులు వర్షాలు పడి భూమి నానిన తర్వాతనే విత్తనాలు విత్తుకోవాలని కోరారు. గ్రామాలకు వచ్చి విత్తనాలు అమ్మే వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రశీదులు పంట చేతికి వచ్చే వరకు దాచి పెట్టుకోవాలని సూచించారు. ఏడీఏ వెంట ఏవో బట్టు అశోక్ కుమార్, ఏఈవో నరేష్, సోసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు

**నేలకొండపల్లి, జూన్ 25 ప్రజా జ్యోతి :** పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మి తిరుపతమ్మ దేవస్థానం నందు నేలకొండపల్లి మండలం రాజరంపేట PACS సొసైటీ చైర్మన్ దీరవతు బాలాజీ మనవరాలు అన్నప్రాసన్న వేడుకకు హాజరైన మత్స్యశాఖ సంఘం ఉపాధ్యక్షుడు రాధా కృష్ణమూర్తి గ్రామ సర్పంచ్ అశోకా రాణి హాజరై చిన్నారి జైవిక ను ఆశీర్వదించారు.గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ

- ప్రారంభిస్తున్న తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు



**చింతకాని జూన్ 25 ప్రజాజ్యోతి :** మండలం పరిధిలో తిర్లాపురం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్.)కార్యక్రమంలో భాగంగా ఓటర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామంలోని ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావాలని, ఓటర్ల జాబితాలో పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలను సరిచూసుకొని అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ముందుగా ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవడం అవసరమని, గ్రామాభివృద్ధి కోసం రూపొందించే ప్రణాళికలకు ఈ సర్వే ఆధారంగా పని చేస్తుందని, ప్రజల అవసరాలను గుర్తించి తగిన చర్యలు తీసుకునేందుకు ఇది దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు,బూత్ స్థాయి సూపర్వైజర్ భాస్కర్,బూత్ స్థాయి అధికారి ఉమారాణి , బూత్ స్థాయి ఏజెంట్లు,ఉప సర్పంచ్ గోగుల నాగమణి భర్త నరసింహారావు, మరీదు మధు,మడిపల్లి రామకృష్ణ, గోదప్రసాద్,బల్లి చిన్న వీరయ్య,గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని దరఖాస్తులు నిర్ణీత గడువులో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- పైలెట్ ప్రాజెక్టులో భాగంగా రీసర్వే చేసిన మొలుగుమాడు గ్రామ రెవెన్యూ వివరాలను పరిశీలన
- ఎర్రుపాలెం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.గురువారం సాయంత్రం మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి కార్యాలయ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను సమగ్రంగా పరిశీలించారు. మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహించిన రీసర్వే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రీసర్వే అనంతరం రైతులకు నూతన పాసుపుస్తకాల జారీ ప్రక్రియపై అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు.అదేవిధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిపై ఆరా తీశారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటి సర్వే, ఫారాల పంపిణీ, వివరాల సేకరణ వంటి కార్యక్రమాల్లో ఎలాంటి లోటుపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న వివిధ దస్త్రాలు, స్లాట్ బుకింగ్, రిజిస్ట్రేషన్లు, సాదా బైనామా దరఖాస్తులు, భూ భారతి దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించారు. ప్రజలకు సంబంధించిన భూ సమస్యలు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను సంబంధించిన కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డులు, ఇతర సేవలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందించే సేవల విషయంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భూ వివాదాలకు సంబంధించిన దరఖాస్తులను సాధ్యమైనంత వరకు మండల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రజలు జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే సేవలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. మండల కార్యాలయాలకు వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తగ్గించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత ఎలిజబెత్, డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, ఆర్ఐ శిరీష, సర్వేయర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# జూలై 1న గైనకాలజీ వైద్యులకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ

- డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని మధిర ఏరియా ఆసుపత్రి, కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో ప్రజలకు గైనకాలజీ వైద్య సేవలు నిరంతరాయంగా అందించేందుకు అత్యవసర ప్రాతిపదికన జూలై 1న వాక్–ఇన్–ఇంటర్వ్యూ ద్వారా గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వైద్య సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా అందించాలనే ఉద్దేశ్యంతో కేవలం జూలై–2026, ఆగస్టు–2026 నెలలకు మాత్రమే తాత్కాలిక ప్రాతిపదికన ఈ నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. మధిర ఏరియా ఆసుపత్రికి ఒకరు,కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ఒకరు చొప్పున మొత్తం ఇద్దరు గైనకాలజీ (ఓబిజి ) స్పెషలిస్టులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.ఎంపికైన ప్రతి వైద్యునికి నెలకు లక్ష రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్‌తో పాటు ఎంఎస్ (ఓబీ & జి వై ) ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత విభాగంలో అదనపు అర్హతలు, సాధారణ పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో గైనకాలజీ విభాగంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ఈ నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీ కాదని, ప్రజల అత్యవసర వైద్య అవసరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కేవలం రెండు నెలల కాలానికి మాత్రమే తాత్కాలిక సేవల కోసం చేపడుతున్న చర్య అని స్పష్టం చేశారు.అభ్యర్థుల ఎంపిక పూర్తిగా ఎంఎస్ (ఓబీ, జి వై )లో సాధించిన మార్కుల మెరిట్, గైనకాలజీ విభాగంలో గత ప్రభుత్వ సేవల అనుభవం,వాక్–ఇన్–ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా మాత్రమే జరుగుతుందని తెలిపారు.వాక్–ఇన్–ఇంటర్వ్యూ జూలై 1, 2026 తేదీన ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ),వి.వెంకటాయపాలెం,ఖమ్మంలోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ F–2లోని సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, గత ప్రభుత్వ సేవల అనుభవ ధ్రువపత్రాలు, రెండు సెట్ల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నిర్ణీత తేదీ, సమయానికి నేరుగా వాక్–ఇన్– ఇంటర్వ్యూ కు హాజరుకావాలని సూచించారు.పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, ఖమ్మంలోని సూపరింటెండెంట్ కార్యాలయాన్ని సంప్రదించాలని డీసీహెచ్ఎస్ డా.కె. రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# జీవాలకు చిటుక వ్యాధి నివారణ వ్యాక్సిన్ ప్రారంభించిన సర్పంచ్ టోనీ



**కారేపల్లి, జూన్ 25, ప్రజా జ్యోతి:** జీవాలకు వచ్చే చిటుక వ్యాధి నివారణకు ముందస్తుగా వేసే ఎంటెరోటాక్సేమియా(ఈటీ) వ్యాక్సిన్ ను గురువారం ప్రారంభించారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో జరిగిన వ్యాక్సిన్ కార్యక్రమాన్ని సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ) ప్రారభించారు. ఈసందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ వర్షాలు పడిన వెంటనే మొలిచే లేత గడ్డిని జీవాలు తినడం వల్ల ఈ వ్యాధి రావటానికి అస్కారం ఉంటుందన్నారు. వర్షాకాలం ప్రారంభంలో జీవాలు ఒకేసారి ఎక్కువగా తినకుండా, ఉదయం కాస్త ఆలస్యంగా మందను మేతకు తీసుకెళ్లాలని సూచించారు. చిటుకు వ్యాధి సోకకుండా ముందస్తు ఈటీ వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వెటర్నరి అసిస్టెంట్లు శ్యామల, రాజేష్, గోపాలమిత్రలు రేగళ్ల మంగయ్య, మోతుకూరి రామారావు, సురభి శ్రీకాంత్, కే.రవి కె.వెంకటేశ్వర్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అడవిమల్లెల గురుకులంలో ప్రత్యేక బృందం విచారణ



**సత్తుపల్లి జూన్25 (ప్రజా జ్యోతి)** పెనుబల్లి మండలం అడవిమల్లెల గురుకుల పాఠశాల, కళాశాలలపై ఇటీవల వెలువడుతున్న ఆరోపణల నేపథ్యంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి ప్రత్యేక బృందం గురువారం విచారణ చేపట్టింది.ముఖ్యంగా పీఎం శ్రీ నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై,అధికారులు గురుకులంలో రికార్డులను పరిశీలించి సంబంధిత సిబ్బందిని విచారించినట్లు సమాచారం. నిధుల ఖర్చు, అభివృద్ధి పనులు, కొనుగోళ్లకు సంబంధించిన పత్రాలను పరిశీలించినట్లు తెలుస్తోంది.ఈ విచారణకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అధికారుల నివేదిక అనంతరం మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# నూతన జంటను ఆశీర్వదించిన నాయకులు

**చింతకాని జూన్ 25ప్రజాజ్యోతి :** నాగులవంచ కు చెందిన కంభం శ్రీనివాసరావు (లేట్ ) కుమారుడు కంభం సాయి(లండన్ ),సహజ ల వివాహ వేడుకలో నూతన దంపతులను నాగులవంచ బిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, వంకాయలపాటి సత్యనారాయణ బిజెపి నాయకులు మద్దినేని వెంకటేశ్వర్లు,సిపిఎం నాయకులు కంధరబోయిన కొండలరావు, విశ్రాంత వెట్నరీ ఉద్యోగి దేశబోయిన మంగరావు,జర్నలిస్ట్ నన్నక అప్పారావులు ఆశీర్వదించారు.

